సాక్షి పశ్చిమగోదావరి

శుక్రవారం । 29 । సెప్టెంబర్ । 2023



24 నుంచి బ్రహ్మోత్సవాలు

ద్వారకాతిరుమల చినవెంకన్న ఆశ్వయుజ మాస దివ్య బ్రహ్మోత్సవాలు వచ్చేనెల 24 నుంచి ప్రారంభం కానున్నాయి. 26న రాత్రి కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. 8లో ▸



నేటి నుంచి బాస్కెట్‌బాల్ పోటీలు

మార్టేరులోని వేణుగోపాల ఉన్నత పాఠశాల క్రీడాప్రాంగణంలో శుక్రవారం నుంచి బాస్కెట్‌బాల్ పోటీలు నిర్వహించనున్నారు. 13 జిల్లాల జట్లు పాల్గొంటాయి. 8లో ▸

గుండె జరభద్రం

ఒత్తిళ్లతో జీవనం, శారీరక శ్రమ లేకపోవడం గుండెను ప్రమాదంలోకి నెడుతోంది. మారిన జీవనశైలి, ఆహారపు అలవాట్లు గుండె జబ్బులకు కారణమవుతున్నాయి. 8లో



న్యూస్‌రీల్

మానవతా విలువలకు జాషువా పట్టం



మాట్లాడుతున్న సోషల్ వెల్ఫేర్ జేడీ జయప్రకాష్

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): సామాజిక రుగ్మతలను ఎండగడుతూ, లౌకిక విధానానికి, మానవతా విలువలకు తన సాహిత్యంలో గుర్రం జాషువా పెద్దపీట వేశారని సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ వి.జయప్రకాష్ అన్నారు. స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గురువారం జాషువా జయంతి సభను బహుజన టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సాయిరాజు భల్లం అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా జయప్రకాష్ మాట్లాడుతూ సర్వసమానత్వం కోరే విశ్వనరుడునని జాషువా ప్రకటించారని గుర్తుచేశారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు లంకా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జాషువా రచనలు, కొత్త కవితా ప్రక్రియలు ఆదర్శనీయమన్నారు. మానవత సంస్థ జిల్లా విద్యానిధి అధ్యక్షుడు ఆలపాటి నాగేశ్వరరావు, ఏఐడీఎఫ్ జాతీయ అధ్యక్షురాలు మణిసింగ్ జాషువా, జాషువా ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు కలపాల రవి, ఏవీఆర్ విజ్ఞాన కేంద్రం ప్రధాన కార్యదర్శి గుడిపాటి నరసింహారావు సాహిత్య రంగంలో జాషువా సేవలను కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా కవి నున్న అంజారావు, లక్కపాము ప్రకాశరావులను బీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు బి.మనోజ్ కుమార్, గుడిమెల్లి వెంకటేశ్వరరావు ఘనంగా సన్మానించారు. మేతర అజయ్ బాబు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

స్వామినాథన్ మృతి బాధాకరం

ఎంపీ కోటగిరి శ్రీధర్

దెందులూరు: హరిత విప్లవ పితామహుడు, వ్యవసాయ శాస్త్రవేత్త, పద్మభూషణ్ డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ మృతి బాధాకరమని ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ ఓ ప్రకటనలో సంతాపం తెలిపారు. గురువారం ఎంపీ కార్యాలయంలో విడుదల చేసిన ప్రకటనలో స్వామినాథన్ తన పరిశోధనలతో వరి వంగడాలు సృష్టించారని, ఆహార వృద్ధిలో భారత్ స్వయం సమృద్ధి సాధించేందుకు ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఆయన కృషి, ప్రణాళిక శాస్త్రవేత్తలకు ఆదర్శనీయమని తెలిపారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

చిన్నారులు కార్మికులుగా ఉండరాదు



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి

ఏలూరు (టూటౌన్): బాలలు ప్రమాదకరమైన పరిస్థితుల నుంచి బయటకు వచ్చేలా అవగాహన ఉండాలని, వారు బాల కార్మికులుగా ఉండిపోకూడదని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఇన్‌చార్జి కార్యదర్శి కేకేవీ బుల్లికృష్ణ అన్నారు. స్థానిక వన్‌టౌన్‌లోని ఓ ప్రైవేట్ హోటల్‌లో గురువారం చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఆధ్వర్యంలో బాలల పంచాయతీ ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ పిల్లలంతా చదువుకుని వృద్ధిలోకి రావాలన్నారు. పలువురు చిన్నారులు వ్యసనాలకు బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, అలాంటి పరిస్థితుల నుంచి బయటకు రావాలంటే సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు. పిల్లలు నాయకత్వ లక్షణాలను అలవర్చుకుని, వారికున్న హక్కులపై అవగాహన పెంచుకోవాలన్నారు. బాలికలు చెడు స్పర్శ, మంచి స్పర్శ గురించి తెలుసుకుని అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలని, లైంగిక దాడుల నుంచి రక్షణ పొందాలని అన్నారు. ఏపీ బాలల హక్కుల కమిషన్ సభ్యుడు డాక్టర్ జె.రాజేంద్రప్రసాద్, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏడీ జీసీహెచ్ ప్రభాకర్, తహసీల్దార్ బి.సోమశేఖర్ తదితరులు మాట్లాడారు. డీసీపీఓ సీహెచ్ సూర్య చక్రవేణి, బాలబాలికల పంచాయతీ సభ్యులు పాల్గొన్నారు.

3 నుంచి ఫార్మేటివ్-2 పరీక్షలు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలల్లో 1 నుంచి 10వ తరగతి విద్యార్థులకు వచ్చేనెల 3 నుంచి 6వ తేదీ వరకూ ఫార్మేటివ్-2 పరీక్షలు నిర్వహించాలని ఏలూరు డీఈఓ పి.శ్యామ్ సుందర్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రశ్నాపత్రాలను పరీక్షలు జరిగే తేదీల్లో జిల్లా విద్యాశాఖాధికారి వాట్సాప్ గ్రూపునకు షేర్ చేస్తారని తెలిపారు. వాటిని ఎంఈఓలు వాట్సాప్ గ్రూపుల ద్వారా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పరీక్షకు ఒక గంట ముందు సాఫ్ట్ కాపీలను తెలుపుతారని పేర్కొన్నారు. షెడ్యూల్ ప్రకారం పరీక్షలు నిర్వహించి విద్యార్థుల మార్కులను సీఎస్ఈ పోర్టల్‌లో నమోదుచేయాలని ఆయన ఆదేశించారు.

పరిశుభ్రతకు ప్రాధాన్యం.. సేవలకు సత్కారం

కాఫీ విత్ క్లాప్ మిత్ర

- ఏలూరు జిల్లాలో శ్రీకారం
- క్లాప్ మిత్రలకు సన్మానం
- వారి కుటుంబాల విద్య, వైద్యానికి భరోసా
- కలెక్టర్ సహా ఉన్నతాధికారుల హాజరు
- రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశం

జిల్లా	పంచాయతీలు	క్లాప్ మిత్రలు
ఏలూరు	547	1,380
పశ్చిమగోదావరి	409	1,163
మొత్తం	956	2,543



పెదపాడులో క్లాప్ మిత్రలను సన్మానించిన కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, అధికారులు (ఫైల్)

సాక్షి ప్రతినిధి, ఏలూరు: పంచాయతీల్లో పారిశుధ్య పరిరక్షకులు వారు.. గ్రామాల్లో ఉదయాన్నే చెత్తను సేకరించి డంపింగ్ యార్డులకు తరలిస్తారు.. తడి, పొడి చెత్తలను వేరు చేసి వర్మీ కంపోస్టు తయారు చేసి సంపద సృష్టిస్తారు క్లాప్ మిత్రలు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ పల్లెల్లో నూరుశాతం ప్రజారోగ్య పరిరక్షణకు అహర్నిశలు శ్రమించిన క్లాప్ మిత్రలను సముచితంగా గౌరవించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఏలూరు జిల్లాలో కాఫీ విత్ క్లాప్ మిత్ర కార్యక్రమానికి కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ శ్రీకారం చుట్టారు. ఈ వినూత్న కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం మెచ్చుకుని రాష్ట్రవ్యాప్తంగా అమలుచేయాలని ఆదేశించింది. ప్రత్యేకంగా వచ్చేనెల 2న గాంధీ జయంతి సందర్భంగా అన్ని పంచాయతీల్లో కాఫీ విత్ క్లాప్ మిత్ర నిర్వహించాలని ఆదేశాలిచ్చింది.

250 ఇళ్లకు ఒకరు చొప్పున..

పంచాయతీల్లో ప్రతి 250 ఇళ్లకు ఒక క్లాప్ మిత్ర (పారిశుధ్య కార్మికులు)ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఏలూరు జిల్లాలో 547 గ్రామ పంచాయతీల పరిధిలో 1,380 మంది, పశ్చిమగోదావరి జిల్లాలో 409 పంచాయతీల పరిధిలో 1,525 మంది పనిచేస్తున్నారు. జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా గ్రామాల్లో అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో పంచాయతీల్లో క్లాప్ మిత్ర సేవలకు విశేష గుర్తింపు ఉంది. కాఫీ విత్ క్లాప్ మిత్ర కార్యక్రమం ద్వారా పారిశుధ్య కార్మికులతో మమేకమై వారి జీవన స్థితిగతులను, కుటుంబ పరిస్థితులను అధికారులు తెలుసుకుంటున్నారు. వారి కుటుంబసభ్యుల విద్య, వైద్యానికి భరోసా ఇవ్వడంతో పాటు క్లాప్ మిత్రలను సత్కరిస్తున్నారు. ఏలూరు జిల్లాలో చేపట్టిన ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా అమలవుతోంది. పశ్చిమగోదావరి జిల్లాలో మరో రెండు రోజుల్లో ఈ కార్యక్రమం ప్రారంభించనున్నారు. ప్రధాన ప్రాంతాల్లోని ఎంపిక చేసిన పంచాయతీల్లో జిల్లా ఉన్నతాధికారులు పాల్గొని క్లాప్ మిత్రలను సత్కరిస్తారు.

వచ్చేనెల 2న ప్రత్యేక వైద్య శిబిరాలు

వచ్చేనెల 2న జిల్లాలోని అన్ని పంచాయతీల పరిధిలో క్లాప్ మిత్ర కుటుంబసభ్యుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించనున్నారు. రక్త పరీక్షలు, ఈసీజీ వంటి పరీక్షలతో పాటు పూర్తి బాడీ చెకప్ చేయనున్నారు. ఇప్పటికే క్లాప్‌మిత్రలకు ప్రత్యేకంగా కాస్మొటిక్స్‌ను కూడా అందజేశారు. వారి పెండింగ్ జీతాలు కూడా ఖాతాల్లో జమచేస్తున్నారు. ప్రత్యేకంగా ప్రతి క్లాప్‌మిత్రకు ఇంటి స్థలం ఉండాలని నిర్ణయించి, ఇంటి స్థలం లేనివారిని గుర్తించి ఇళ్ల స్థలాలు మంజూరు చేయడానికి అధికారులు కార్యాచరణ రూపొందించారు.

అన్ని విధాలా అండగా..

- ప్రతి పంచాయతీలో పారిశుధ్య కార్మికుల నిస్వార్థ సేవలు సమాజానికి తెలియజేయడంతో పాటు వారికి అన్ని విధాలా అండగా ఉండాలని కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ భావించారు.
- కలెక్టర్‌తో పాటు జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ ఆలోచనతో వినూత్నంగా భీమడోలులో కాఫీ విత్ క్లాప్ మిత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు.
- భీమడోలు పంచాయతీలో పర్యటించిన పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాజశేఖర్ ఈ కార్యక్రమాన్ని అభినందించి రాష్ట్రవ్యాప్తంగా అమలుచేయాలని ఆదేశాలిచ్చారు.
- ఇటీవల పెదపాడు పంచాయతీలో కాఫీ విత్ క్లాప్ మిత్ర కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ క్లాప్ మిత్రలతో మమేకమయ్యారు. వారిని సన్మానించి కలిసి కాఫీ తాగారు.
- క్లాప్ మిత్రల సాధక బాధకాలు తెలుసుకోవడంతో పాటు వారి, వారి కుటుంబసభ్యుల విద్య, వైద్యానికి భరోసా ఇచ్చారు.



పెదపాడులో క్లాప్ మిత్రలతో కలిసి కాఫీ తాగుతున్న కలెక్టర్ (ఫైల్)

చాలా సంతోషం



నేను వసంతవాడ గ్రామ పంచాయతీలో క్లాప్ మిత్రగా పనిచేస్తున్నాను. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా రూ.6 వేలు ఇస్తున్నారు. దానికితోడు పంచాయతీలో నిధుల లభ్యతను బట్టి అదనంగా కొంత సొమ్ము ఇస్తున్నారు. క్లాప్ మిత్రల సేవలను ప్రభుత్వం గుర్తించడంతో పాటు సత్కారం చేయడం సంతోషంగా ఉంది.

– ఈదే బాలాజీ, క్లాప్‌మిత్ర, వసంతవాడ పంచాయతీ

గర్వంగా ఉంది



గ్రామ పంచాయతీలో క్లాప్ మిత్రగా పనిచేస్తున్నాను. ఒకరిపై ఆధారపడకుండా ఉండేందుకు పారిశుధ్య కార్మికురాలిగా విధులు నిర్వహిస్తున్నాను. దీని ద్వారా ప్రజలకు సేవ చేస్తున్న భావన కలుగుతోంది. కలెక్టర్ చేతులమీదుగా సన్మానం అందుకోవడం గర్వంగా ఉంది. ఇది భగవంతుడు ఇచ్చిన బాధ్యతగా భావిస్తున్నాను.

– గూనపల్లి శారద, క్లాప్‌మిత్ర, పెదపాడు పంచాయతీ

గ్రాండ్ సక్సెస్



జిల్లాలో ఈ కార్యక్రమం విజయవంతంగా సాగుతోంది. భీమడోలు, గుండుగొలను, పెదపాడులో జరిగిన కార్యక్రమాల్లో జిల్లా యంత్రాంగం పాల్గొంది. వచ్చేనెల 2లోపు 547 పంచాయతీల్లో కార్యక్రమాన్ని పూర్తిచేసి క్లాప్ మిత్రల కుటుంబాలకు విద్య, వైద్యానికి భరోసా ఇవ్వడంతో పాటు ఇళ్ల స్థలాలు ఇచ్చేలా కలెక్టర్ ఆదేశాలిచ్చారు.

– తూతిక శ్రీనివాస విశ్వనాథ్, జిల్లా పంచాయతీ అధికారి

ప్రజారోగ్యంపై ప్రభుత్వానికి ప్రత్యేక శ్రద్ధ

- 30న గూడెంలో మెగా మెడికల్ క్యాంపు
- ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



తాడేపల్లిగూడెం: ప్రజారోగ్యంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఉన్న ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అని ఉప ముఖ్యమంత్రి, దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని సీఎం జగన్ ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. దేశంలో ఎక్కడా ఇలాంటి మహత్తర కార్యక్రమం లేదని, ఈనెల 15న ప్రారంభమైన ఆరోగ్య సురక్ష నవంబర్ 15 వరకు సాగుతుందన్నారు. దీనిలో భాగంగా ప్రతి క్లస్టర్ పరిధిలో కన్వీనర్లు, వలంటీర్లు, గృహ సారథులు, వైద్యారోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య సర్వే చేస్తారన్నారు. అలాగే ఏడు రకాల పరీక్షలను చేసి కేసు షీట్‌ను రూపొందిస్తారన్నారు. అవసరమైన వారికి మెరుగైన వైద్యం కోసం రిఫరల్ ఆస్పత్రులకు పంపించి ప్రభుత్వమే ఉచితంగా చికిత్సలు కూడా చేయిస్తుందన్నారు.

వీకర్స్ కాలనీలో ప్రత్యేక వైద్యశిబిరం

జగనన్న ఆరోగ్య సురక్ష కింద ఈనెల 30న తాడేపల్లిగూడెంలోని వీకర్స్ కాలనీలోని అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద కల్యాణ మండపంలో 12 మంది స్పెషలిస్టుల ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశామని మంత్రి కొట్టు తెలిపారు. వీరితో పాటు నలుగురు అర్బన్ హెల్త్ సెంటర్ల డాక్టర్లు వైద్యసేవలందిస్తారన్నారు. వైద్య పరీక్షల కోసం రెండు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేశామన్నారు. శిబిరం కోసం గత 15 రోజులుగా ఒకటి నుంచి ఏడు వార్డుల వరకు సుమారు ఏడు వేలకు పైగా గృహాలను వలంటీర్లు ఇంటింటా సర్వే చేశారన్నారు. 4,676 మందికి టోకెన్లు జారీ చేశారన్నారు. టోకెన్లతో సంబంధం లేకుండా అవసరమైన వారంతా శిబిరానికి వచ్చి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవచ్చని చెప్పారు. మున్సిపల్ కమిషనర్ అనపర్తి శామ్యూల్, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు గుండుబోగుల నాగు, పట్టణ కన్వీనర్లు కర్రి భాస్కరరావు, కొలుకులూరి ధర్మరాజు, నాయకులు ముప్పిడి సంపత్‌కుమార్, కైగాల శ్రీనివాసరావు, మైలవరపు పెదబాబు, పి.శ్రీనివాసు, యువనేత కొట్టు విశాల్, సోషల్ మీడియా కన్వీనర్ కె.శివకిరణ్ పాల్గొన్నారు.

జాషువా కవితలు స్ఫూర్తిదాయకం



జాషువా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

భీమవరం(ప్రకాశం చౌక్): గుర్రం జాషువా కవితలు స్ఫూర్తిదాయకమని, ఆయన స్ఫూర్తితో ఉన్నత చదువులు చదివి మంచి స్థానాలను చేరుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.కృష్ణవేణి అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గుర్రం జాషువా జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ముందుగా జాషువా చిత్రపటానికి డీఆర్వో కృష్ణవేణి, ఆర్డీఓ దాసి రాజు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీఆర్వో కృష్ణవేణి మాట్లాడుతూ ఆనాడు అస్పృశ్యత, అంటరానితనం రూపుమాపడానికి జాషువా కవితలతో చైతన్యం కలిగించారన్నారు. ఆర్డీఓ దాసి రాజు మాట్లాడుతూ సమకాలీన భావ కవిత్వ రీతి నుంచి పక్కకు జరిగి సామాజిక ప్రయోజనం ఆశించి జాషువా రచనలు చేశారన్నారు. కవులు తెన్నేటి లక్ష్మీనరసింహ మూర్తి, కోలాటి పెద్దిరాజు, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సత్య సుధామా, చవాకుల భరత్, వివిధ సంఘాల ప్రతినిధులు పొన్నమండ బాలకృష్ణ, కటికతల రాజారావు, పెద్దిరాజు, పి.ముసలయ్య, విద్యార్థిని కుమారి సుషిత గుర్రం జాషువా గొప్పతనాన్ని వివరించారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె.శోభారాణి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డి.పుష్పరాణి, బీసీ వెల్ఫేర్ అధికారి జీవీఆర్‌కేఎస్ఎస్ గణపతి, డీఎస్ఓ ఎన్.సరోజ, అగ్నిమాపక శాఖ అధికారి బి.శ్రీనివాసరావు, ఆర్అండ్ బీ అధికారి ఎస్.లోకేశ్వరరావు, పశుసంవర్ధక శాఖ అధికారి కె.మురళీకృష్ణ, హౌసింగ్ ఈఈ పిచ్చయ్య, కవులు పాల్గొన్నారు.

నూజివీడులో క్రికెట్ గ్రౌండ్ అభివృద్ధి పనులు

- డిసెంబరులో రాష్ట్రస్థాయి పోటీల నిర్వహణకు సన్నాహాలు
- ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు వెల్లడి



నూజివీడులో గ్రౌండ్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అప్పారావు

నూజివీడు: నూజివీడు పట్టణ పరిధిలోని అన్నవరం వద్ద ఉన్న క్రికెట్ గ్రౌండ్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేసి డిసెంబరులో రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌ను నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. రూ.1.50 కోట్లతో చేపట్టిన క్రికెట్ గ్రౌండ్ అభివృద్ధి పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఆటస్థలాన్ని చదును చేసే పనులు పూర్తికాగా ఫెన్సింగ్, గడ్డి పెంచడం, పిచ్ తయారీ పనులు పూర్తిచేయాల్సి ఉంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు మాట్లాడుతూ క్రికెట్ గ్రౌండ్ అందుబాటులోకి వస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రభుత్వం నూజివీడు ప్రాంత అభివృద్ధికి అన్నివిధాలుగా సహకరిస్తోందన్నారు. క్రికెట్ క్రీడాకారులను తయారు చేసేందుకు సైతం గ్రౌండ్ దోహదపడుతుందన్నారు. రాబోయే రోజుల్లో గ్రౌండ్‌లో పెవిలియన్ నిర్మించడం, క్రీడాకారుల డ్రెసింగ్ రూమ్‌లు, ఆఫీసు భవనం వంటి సదుపాయాలను కల్పించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఈ మైదానాన్ని రంజీ మ్యాచ్‌లను, రాష్ట్రస్థాయి క్రికెట్ మ్యాచ్‌లను నిర్వహించేలా అభివృద్ధి చేస్తున్నామన్నారు. మైదానం అభివృద్ధికి ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వాటిని అధిగమిస్తూ అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఆటస్థలం చుట్టూ ముందు అవుటర్ ఫెన్సింగ్‌ను తర్వాత ఇన్నర్ ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు పగడాల సత్యనారాయణ, కొమ్ము వెంకటేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు శీలం రాము, క్రిస్టియన్ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పిళ్లా చరణ్, కౌన్సిలర్లు దాసరి మారు అప్పాజీ, బాణావతు రంగారావు, నాయకులు మేకల అనిల్, గాదెరెడ్డి రంజిత్ రెడ్డి, హరికోటి ప్రసాద్, కళ్లేపల్లి ఆదినారాయణ, సతీష్, చేబత్తిన మున్నా, కాలి సుగుణరావు, షేక్ మస్తాన్ ఆయన వెంట ఉన్నారు.

● కలశాల నీటితో నిమజ్జనం



భీమవరం 27వ వార్డు జాలర్ల రెండో వీధిలో వినాయక నిమజ్జనోత్సవం వినూత్న రీతిలో జరిగింది. 108 మంది మహిళలు కలశాలతో శోభాయాత్రగా గణపతి మండపం వద్దకు చేరుకున్నారు. కలశాలలోని నీటితో విగ్రహాన్ని నిమజ్జనం చేసి భక్తిభావం చాటారు. - సాక్షి, భీమవరం

● గోదారమ్మకు నీరాజనం



భాద్రపద పౌర్ణమి సందర్భంగా హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పెనుగొండ మండలం సిద్ధాంతంలో వశిష్ట గోదావరికి పంచ హారతులతో నీరాజనాలు అర్పించారు. జయవరపు నానాజీ, సుజాత దంపతులచే పండితులు పూజాదికాలు జరిపించారు. - పెనుగొండ

10,490 మందికి వాహన మిత్ర

నేడు రూ.10.49 కోట్లు విడుదల



ఏలూరు(మెట్రో): ఏలూరు జిల్లాలో వైఎస్సార్ వాహన మిత్ర పథకం ఐదో విడత కింద 10,490 మందికి రూ.10.49 కోట్లు ప్రభుత్వం విడుదల చేయనున్నట్లు కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. శుక్రవారం విజయవాడలో జరిగే కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో రూ.10 వేల చొప్పున జమ చేస్తారన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఆటో, టాక్సీ, మాక్సీ క్యాబ్‌లు నడుపుతూ జీవనం సాగించే వారికి వాహన మిత్ర పథకం ద్వారా ప్రభుత్వం ఏటా రూ.10 వేలు ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. 2019 నుంచి ఇప్పటివరకు నాలుగు విడతల లబ్ధి చేకూర్చగా, ఇప్పుడు ఐదో విడతల నిధులు విడుదల చేయనుందన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 2019-20లో 17,101 మందికి రూ.17.10 కోట్లు, 2020-21లో 19,521 మందికి రూ.19.52 కోట్లు, 2021-22 లో 18,015 మందికి రూ.18 కోట్లు అందజేయగా, ఏలూరు జిల్లాలో 2022-23లో 10,303 మందికి రూ.10.30 కోట్లు ప్రభుత్వం అందజేసిందన్నారు.

పటిష్టంగా జగనన్న ఆరోగ్య సురక్ష

కలెక్టర్ ప్రసన్న వెంకటేష్



అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్

ఏలూరు(మెట్రో): జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు పటిష్ట కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు. ఈనెల 30న ప్రారంభమవుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను పక్కాగా నిర్వహించేందుకు నోడల్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, వైద్యారోగ్య సిబ్బందితో గురువారం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్టాండర్డ్ ఆపరేటివ్ ప్రొసెస్ (ఎస్ఓఎస్)ప్రకారం ఎవరెవరికి కేటాయించిన విధులను వారు పక్కాగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలన్నారు.

స్క్రీనింగ్‌కు ఐదు విభాగాలు

హెల్త్ స్క్రీనింగ్ కోసం ఐదు విభాగాలను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. హెల్ప్ డెస్క్ రిజిస్ట్రేషన్, డాక్టర్ అలాట్‌మెంట్, కన్సల్టేషన్ రూమ్స్, ల్యాబ్ టెస్ట్, కంటి విభాగం, స్కానింగ్ తదితర కౌంటర్లతో పాటు ప్రత్యేకంగా ఆరోగ్యశ్రీ, న్యూట్రిషన్ స్టాల్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆరోగ్య సురక్ష సర్వే పూర్తికాని మండలాల్లో శుక్రవారం సాయంత్రంలోపు పూర్తిచేయాలన్నారు.

సంతృప్తికర సేవలు

జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలకు వచ్చిన వారికి సంతృప్తికర సేవలు అందేలా చూడాలని కలెక్టర్ అన్నారు. వృద్ధులు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు త్వరితగతిన స్క్రీనింగ్ చేయాలన్నారు. శిబిరం వద్ద రెండు, మూడు వీల్ చైర్లు కూడా ఏర్పాటు చేసుకోవాలని, ఆపదమిత్ర సేవలు వినియోగించుకోవాలని తెలిపారు. శిబిరంలో నలుగురు వైద్యులు అందుబాటులో ఉంటారని, వారిలో ఇద్దరు జనరల్ మెడిసిన్, మరో ఇద్దరు స్పెషలిస్ట్ డాక్టర్లు ఉంటారన్నారు.

టైమ్ స్లాట్లు నిర్దేశించాలి

టోకెన్ జనరేషన్‌లో సమయాన్ని కేటాయించే స్లాట్లు నిర్దేశించాలని కలెక్టర్ అన్నారు. ప్రతి శిబిరంలో మూడు, నాలుగు కంప్యూటర్లు, ప్రింటర్‌లతో సహా ఏర్పాటు చేసుకోవాలన్నారు. అవసరమైన పారిశుధ్య సిబ్బందిని నియమించుకోవాలని తెలిపారు. ముఖ్యంగా మ్యాన్‌పవర్ ప్లానింగ్ చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యశ్రీ కింద రిఫర్ చేస్తే సంబంధిత నోడల్ అధికారి, ఎంపీడీఓ ఫాలోఅప్ చేసుకోవాలన్నారు. తహసీల్దార్, ఎంపీడీఓలతో కూడిన బృందాలు క్యాంపులు నిర్వహించే ప్రాంతాలకు ముందుగానే వెళ్లి ఏర్పాట్లు పరిశీలించి నివేదిక అందజేయాలని ఆదేశించారు. ఆరోగ్య సురక్ష శిబిరాలు ఉదయం ఉదయం 9 గంటలకు ప్రారంభం కావాలని, ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొనేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. డాక్టర్ శర్మిష్ట, జెడ్పీ సీఈఓ కె.రవికుమార్, కంటి విభాగం అధిపతి డాక్టర్ మల్లికార్జునరావు, అదనపు డీఎంహెచ్ఓ రాజీవ్, డీఐఓ నాగేశ్వరరావు, ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

మార్టేరులో బాస్కెట్‌బాల్ పోటీలు



పోటీలు జరిగే శ్రీవేణుగోపాల ఉన్నత పాఠశాల బాస్కెట్‌బాల్ క్రీడా ప్రాంగణం

పెనుమంట్ర: మార్టేరులోని శ్రీవేణుగోపాల ఉన్నత పాఠశాల క్రీడాప్రాంగణంలో ఈనెల 29 నుంచి అక్టోబరు 2 వరకు రాష్ట్ర స్థాయి అంతర్‌జిల్లాల 9వ బాస్కెట్‌బాల్ పోటీలు జరుగుతాయని పడాల ప్రహ్లాదరెడ్డి మెమోరియల్ బాస్కెట్‌బాల్ ట్రస్ట్, మార్టేరు యూత్ బాస్కెట్ బాల్ అసోసియేషన్ సభ్యులు అల్లం భాస్కర రెడ్డి, గుడిమెట్ల లక్ష్మణరెడ్డి గురువారం ప్రకటనలో తెలిపారు. 13 జిల్లాలకు చెందిన జట్లు పాల్గొంటాయన్నారు .టోర్నమెంట్ చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఎమ్మెల్యే కప్ పేరుతో ఈ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. శ్రీరంగనాథరాజు అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అమలాపురం ఎంపీ చింతా అనురాధ, కలెక్టర్ పి.ప్రశాంతి, డీఈఓ ఆర్.వెంకటరమణతో పాటు పలువురు ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొంటారని తెలిపారు. సీనియర్ క్రీడాకారులు సత్తి సుబ్బన్నరెడ్డి, గొలుగూరి సత్యనారాయణరెడ్డి, పడాల శ్రీనివాసరెడ్డి, కర్రి వినాయకరెడ్డి పర్యవేక్షణలో పోటీలు నిర్వహిస్తారని చెప్పారు.

అక్టోబర్ 1 నుంచి విరాళాల పెంపు

ద్వారకాతిరుమల: శ్రీవారి నిత్యాన్నదాన విరాళాలను, ఇతర దేవాలయాల్లో అమలులో ఉన్న విధంగా వచ్చేనెల 1 నుంచి మార్పు చేస్తున్నట్టు ఆలయ ఈఓ వేండ్ర త్రినాథరావు గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. కనీస శాశ్వత విరాళాన్ని 2,116 నుంచి రూ. 5,116కు పెంచినట్టు చెప్పారు. కనీస విరాళం రూ.50 నుంచి రూ. 5,115 వరకు ఎంతైనా చెల్లించవచ్చన్నారు. విరాళాలు చెల్లించే భక్తులు తప్పక రసీదు పొందాలని కోరారు.

మహిళ మెడలో గొలుసు చోరీ

ఏలూరు టౌన్: వాకింగ్ చేస్తున్న మహిళ మెడలోని గొలుసును గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు అపహరించుకుపోయారు. ఏలూరు హనుమాన్‌నగర్‌కు చెందిన శ్యామలపల్లి పద్మావతి గురువారం ఉదయం ఏలూరు పంపుల చెరువు వద్ద వాకింగ్ చేస్తుండగా గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు ఆమె మెడలోని బంగారు గొలుసును తెంపుకుని ఆపై మోటారు సైకిల్‌పై పరారయ్యారు. చూసిన వారు పట్టుకోవడానికి వెంబడించినా చిక్కలేదు. బంగారు గొలుసు 25 గ్రాములు ఉంటుందని బాధితురాలు ఏలూరు వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుండె జరభద్రం





- 25 ఏళ్లకే గుండె సమస్యలు
- మారిన ఆహార నియమాలు, అలవాట్లతో ముప్పు
- శారీరక శ్రమ లేకపోవడం, ఒత్తిడే కారణం
- నేడు వరల్డ్ హార్ట్ డే

భీమవరం (ప్రకాశం చౌక్): ఈ బిజీ జీవితంలో ఒత్తిడి, శారీరక శ్రమ లేకపోవడం మన గుండెను ప్రమాదంలోకి నెడుతోంది. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ఏటా 10 నుంచి 20 శాతం గుండె వ్యాధుల కేసులు పెరుగుతున్నాయి. అందువల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని మందు, సిగరెట్లు, కల్తీ ఆహారం, అధిక నూనెలతో కూడిన ఆహారం గుండెకు ప్రమాదకరమని వైద్యులు చెబుతున్నారు.

గోల్డెన్ అవర్‌లో చికిత్స ముఖ్యం

గుండెపోటు వచ్చిన వక్తి గోల్డెన్ అవర్(మొదటి ఆరు గంటలు)లో ఆస్పత్రిలో చేరితో ఆ వ్యక్తికి అత్యవసర ఇంజెక్షన్లు ఇచ్చి ప్రాణాలు కాపాడవచ్చు. తర్వాత పేషెంట్ గుండెకు సంబంధించి ఈసీజీ, ఈకో, యాంజియోగ్రామ్ పరీక్షలు నిర్వహించి గుండె పరిస్థితి తెలుసుకుని సరైన వైద్యం అందించవచ్చు. కరోనా తర్వాత గుండె సమస్యలు పెరుగుతున్నాయి. కోవిడ్ వల్ల రక్తం గడ్డకట్టే అవకాశం ఉంది. దాంతో గుండెపోట్లు పెరుగుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో గత ఐదేళ్లగా గుండె వ్యాధుల కేసులు ఏటా 10 నుంచి 20 శాతం పెరుగుతున్నాయి. ప్రతి ఏడాది జిల్లాలో 10 వేల నుంచి 20 వేల కేసులు ఉంటున్నాయి. అయితే సకాలంలో అధునాతమైన వైద్యం అందించడంతో మరణాల రేటు బాగా తగ్గించవచ్చు. ప్రస్తుతం గుండె వ్యాధులకు సంబంధించి జిల్లాలో కూడా అధునాతన వైద్యం అందుబాటులోకి వచ్చింది.

బేరియాట్రిక్ శస్త్రచికిత్స మంచిది



బేరియాట్రిక్ శస్త్ర చికిత్స అనేక మార్గాల్లో గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ముందుగా బరువు బాగా తగ్గడానికి తోడ్పడుతుంది. బరువు తగ్గడం వల్ల రక్తపోటు, కొలెస్ట్రాల్ స్థాయిలు, రక్తంలో చక్కెర నియంత్రణను మెరుగుపరచడానికి సహాయం చేస్తుంది. తరువాత బేరియాట్రిక్ శస్త్ర చికిత్స ఆహారాన్ని జీర్ణం చేసే విధానాన్ని మారుస్తుంది. నిద్ర నాణ్యతను మెరుగు పరచి, ఒత్తిడి స్థాయిలను తగ్గిస్తుంది. బేరియాట్రిక్ సర్జరీ సాధారణంగా 40 లేదా అంతకంటె ఎక్కువ బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ) ఉన్న వ్యక్తులకు, సీవీడీ, టైప్ 2 డయాబెటీస్, లేదా స్లీప్ యాప్నియా వంటివి ఉన్నవారికి ఈ చికిత్స అవసరం.

– డా.జి.శ్యామ్ వివేక్, బేరియాట్రిక్ సర్జన్, వివేక్ హాస్పటల్స్, పాలకొల్లు

కోవిడ్ వల్ల పెరిగిన సీవీడీ మరణాలు



కార్డియో వాస్క్యులర్ డిసీజ్ (సీవీడీ) మరణాలలో 85 శాతం గుండెపోటు, స్ట్రోక్ కారణాలతోనే సంభవిస్తున్నాయి. ఇటీవల కోవిడ్–19 మహమ్మారి వలన సీవీడీ మరణాలు పెరిగాయి. సీవీడీ గుండె లేదా రక్తనాళాలను ప్రభావితం చేసే ఒక రకమైన వ్యాధి. అధిక రక్తపోటు , అనారోగ్యకరమైన అలవాట్ల వల్ల ఎక్కువగా వస్తుంది. ప్రతి ఏడాది ప్రపంచవ్యాప్తంగా 1.56 కోట్ల మంది ఈ సీవీడీ సంబంధిత కారణాలతో మరణిస్తున్నారు. గుండె సంబంధిత వ్యాధులపై అవగాహన పెంచుకోవడంతో పాటు అనారోగ్యకర జీవన విధానం వీడి గుండెను కాపాడుకోవాలి.

– డాక్టర్ రవి గుజ్జు, కార్డియాలజిస్ట్, రవి గుజ్జు హార్ట్ హాస్పటల్, భీమవరం

జన్యుపరంగానూ గుండెపోటు

గుండెపోటు ఇప్పుడు 20 ఏళ్లు దాటిన వారిలోనూ వస్తుంది. కొందరికి జన్యుపరంగా వస్తుంది. ఇక ముఖ్యంగా మద్యపానం, ధూమ పానం చేయడం, కొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకోవడం, బీపీ, సుగర్, ఊబకాయం వల్ల గుండెపోటు వచ్చే అవకాశముంది. అధిక ఒత్తిడి వల్ల బీపీ పెరిగి గుండెపోటుకు దారి తీయవచ్చు.

గుండెపోటు ఎలా గుర్తించాలి.

గుండెపోటు వచ్చినప్పుడు ఛాతి మధ్య భాగంలో బరువుగా ఉంటుంది. ఊపిరి తీసుకోవడం కష్టంగా ఉంటుంది. చెమటలు పడతాయి. నడిచినా, మెట్టెక్కినా ఆయాసం వస్తుంది. ఈ లక్షణాలు ఉంటే వెంటనే గుండె వైద్య నిపుణులు ఉన్న ఆస్పత్రికి వెళ్లాలి.

ఆదుకుంటున్న ఆరోగ్యశ్రీ

గుండె వైద్యం అంటే లక్షల్లో ఖర్చు చేయాల్సి వచ్చేది. ఆరోగ్యశ్రీలో పైసా ఖర్చు లేకుండా గుండెకు ఉచిత వైద్యం అందుతోంది. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీను అద్భుతంగా అమలు చేయడంతో గుండెకు సంబంధించి అన్ని రకాల వ్యాధులకు ఆరోగ్య శ్రీలో ఉచితంగా వైద్యం అందిస్తున్నారు.

గుండెపోటు రాకుండా ఉండాలంటే



మద్యపానం, ధుమపానం మానాలి. ప్రతి రోజూ వ్యాయమం చేయాలి. ఫాస్ట్‌పుడ్, కొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉన్న ఆహరం తీసుకోరాదు. కనీసం 45 నిమిషాలు నడవాలి. రోజుకు కనీసం 6 నుంచి 7 గంటలు నిద్రపోవాలి. బీపీ, సుగర్ నియంత్రణలో ఉంచుకోవాలి.

– డాక్టర్ పీఆర్‌కె వర్మ, కార్డియాలజిస్ట్, వర్మ హాస్పిటల్

వివాహిత అనుమానాస్పద మృతి

సాక్షి, భీమవరం: భీమవరం పట్టణంలోని నాచువారిసెంటర్‌కు చెందిన ఆయాచితుల సంతోషీ అశ్వని(32) అనుమానాస్పద స్థితిలో మృతిచెందినట్లు వన్‌టౌన్ ఎస్సై ఎం.వెంకటేశ్వరరావు గురువారం చెప్పారు. పాలకోడేరు మండలం గొల్లలకోడేరు గ్రామానికి చెందిన అశ్వని విజయవాడకు చెందిన జొన్నలగడ్డ వెంకటేష్ భీమవరం పట్టణంలోని ఒక ప్రవేటు విద్యాసంస్థలో పనిచేస్తున్నారు. వీరి మధ్య స్నేహం ప్రేమగా మారడంతో 2016లో వివాహం చేసుకున్నారు. వీరికి ఒక బాబు ఉన్నాడు. ఈ నెల 27న డ్యూటీ నుంచి వచ్చిన అశ్వని ఫ్యాన్‌కు ఉరివేసుకుని మృతిచెందింది. మృతురాలి తల్లి రత్నమాణిక్యం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్వరరావు చెప్పారు.

బంగారం చోరీ

ఏలూరు టౌన్: ఇంటికి తాళం వేసి బయటకు వెళ్ళి వచ్చేటప్పటికి దొంగలు ఆ ఇంటి తాళాలు పగులగొట్టి బంగారు వస్తువులు అపహరించుకుపోయారు. ఏలూరు సమీపంలోని వట్లూరుకు చెందిన చెట్టిపల్లి కృష్ణకిషోర్ ఈ నెల 25న ఉదయం ఇంటికి తాళం వేసి ఏలూరు వెళ్ళారు. సాయంత్రం తిరిగి వెళ్ళేటప్పటికి ఇంటి తలుపులు తీసి ఉన్నాయి. బీరువాలోని మూడు కాసులు నల్లపూల గొలుసు అపహరణకు గురైందని గుర్తించారు. గురువారం ఏలూరు త్రీ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మహిళ అదృశ్యంపై కేసు

జంగారెడ్డిగూడెం: మహిళ అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆర్.మల్లికార్జునరెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం జంగారెడ్డిగూడెంకు చెందిన నున్న అప్పాజి తన భార్య నందినిని ఈ నెల 27వ తేదీ మధ్యాహ్నం నందిని పుట్టినిల్లెన్న కొల్లిపర వెళ్లేందుకు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద దింపాడు. ఆమె కొల్లిపర చేరుకోలేదని, దీంతో బంధువులు, చుట్టుపక్కల వారిని విచారించినా ఆచూకీ లభించకపోవడంతో అప్పాజి ఫిర్యాదు చేశాడన్నారు. అదృశ్యం కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గడపగడపకు సంక్షేమం



తాడేపల్లిగూడెం రూరల్ : మండలంలోని కృష్ణాయపాలెంలో ప్రభుత్వ పథకాల లబ్ధిని వివరిస్తున్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ

వచ్చే నెల 24 నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

- 26 న రాత్రి 8 గంటలకు స్వామివారి తిరుకల్యాణం
- 27న రథోత్సవం



ద్వారకాతిరుమల శ్రీవారి క్షేత్రం, ఇన్‌సెట్‌లో శ్రీ వేంకటేశ్వర స్వామి

ద్వారకాతిరుమల: ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల చినవెంకన్న ఆశ్వయుజమాస దివ్య బ్రహ్మోత్సవాలు వచ్చే నెల 24 నుంచి 29 వరకు అంగరవంగ వైభవంగా జరుపనున్నట్టు ఆలయ ఈఓ వేండ్ర త్రినాథరావు గురువారం వెల్లడించారు. వైఖానస ఆగమాన్ని అనుసరించి పాంచాహ్నిక దీక్షతో ఈ ఉత్సవాలను నిర్వహిస్తామన్నారు. ఉత్సవాలు జరిగే రోజుల్లో శ్రీవారికి ఉదయం, సాయంత్రం వేళల్లో గ్రామోత్సవాలను వైభవంగా జరుపుతామన్నారు. ఈ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని 24 నుంచి 29 వరకు ఆలయంలో స్వామివారికి నిత్యార్జిత కల్యాణాలు, ఆర్జిత సేవలను రద్దు చేస్తున్నట్టు చెప్పారు. యావన్మంది భక్తులు ఈ వేడుకల్లో పాల్గొని, స్వామివారిని దర్శించి తరించాలని ఈఓ కోరారు.

ఉత్సవ విశేషాలు

- వచ్చేనెల 24 న ఉదయం శ్రీవారిని పెండ్లి కుమారునిగా, అమ్మవార్లను పెండ్లి కుమార్తెలుగా చేయడంతో ఉత్సవాలకు శ్రీకారం చుడతారు. ఆ రోజు రాత్రి 7 గంటలకు గజవాహనంపై స్వామివారి గ్రామోత్సవం
- 25 న రాత్రి ధ్వజారోహణ, రాత్రి 9 గంటలకు హంసవాహనంపై స్వామివారి గ్రామోత్సవం
- 26 న ఉదయం 7 గంటలకు సూర్యప్రభ వాహనంపై స్వామివారి గ్రామోత్సవం, సాయంత్రం 5 గంటల నుంచి ఎదుర్కోలు ఉత్సవం, రాత్రి 8 గంటల నుంచి శ్రీ స్వామివారి తిరుకల్యాణ మహోత్సవం, అనంతరం వెండి గరుడ వాహనంపై గ్రామోత్సవం
- 27న రాత్రి 7 గంటలకు రథోత్సవం
- 28న ఉదయం 7 గంటలకు చక్రస్నానం, ఆ తరువాత ధ్వజావరోహణను జరిపి, మధ్యాహ్నం 1 గంటకు చంద్రగ్రహణం సందర్భంగా ఆలయాన్ని మూసివేస్తారు.
- 29న ఉదయం 9 గంటలకు చూర్ణోత్సవం, వసంతోత్సవం, రాత్రి 7 గంటలకు ద్వాదశ కోవెల ప్రదక్షిణలు, శ్రీపుష్పయాగము–పవళింపుసేవ కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

గూడెంలో భారీ వర్షం

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలో గురువారం రాత్రి భారీ వర్షం కురిసింది. ఆకాశం ఒక్కసారిగా మేఘావృతమై ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండ, ఉక్కపోతతో జనం తీవ్ర ఇబ్బందులు పడ్డాడు. సాయంత్రం వాతావరణంలో మార్పులు వచ్చాయి. సాయంత్రం కురిసిన వర్షంతో ప్రజలు సేదతీరారు. అనేక ప్రాంతాలు జలమయమయ్యాయి. తాడేపల్లిగూడెం, పెంటపాడు మండలాల్లోని పలు గ్రామాల్లో భారీ వర్షం కురిసింది.

మొలక శాతం పెంచే పద్ధతులు

పాడి - పంట

చింతలపూడి : రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకుని శాస్త్రీయ పద్ధతిలో పంట సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ సహాయ సంచాలకుడు బి.నాగకుమార్ సూచించారు. మెట్టలో అధికంగా వరి, మొక్కజొన్న, వేరుశెనగ, పత్తి పంటలు పండిస్తుంటారు. విత్తన ఎంపిక నుంచి మేలైన సస్యరక్షణ ద్వారా దిగుబడులు ఎలా పెంచుకోవచ్చో ఆయన వివరించారు



చింతలపూడిలో మొక్కజొన్న పంట

మొలక శాతాన్ని పెంచడం ఎలా ?

విత్తనం మొలకెత్తి మొక్కగా పెరగడం దాని సజీవత్వంపై ఆధారపడి ఉంటుంది. విత్తన సజీవత్వాన్ని తెలుసుకోవాలంటే విత్తనాలను ఆరుగంటలసేపు నానబెట్టి అనంతరం పప్పు ధాన్యాలయితే బీజ కవచం తొలగించి 0.1 శాతం టెట్రాజోలియం ద్రావణంలో అరగంటసేపు, ధాన్యపు, చిరు ధాన్యపు గింజలయితే బీజకవచం తొలగించి లేదా సన్నని రంధ్రం చేసి 3 గంటల వరకు చీకటి ప్రదేశంలో ఉంచాలి. తర్వాత విత్తనాలను మధ్యకు కోసి పరీక్షించాలి. విత్తనం రంగు ఎరుపు రంగుకు మారితే విత్తనం జీవం కల్గి ఉన్నట్లు.

మొలక శాతం

ఎత్తు అంచు గల స్టీలు ప్లేటు గాని, మట్టి మూకుడు కాని ఇసుకతో నింపి, దానికి తగు మోతాదులో నీరు పోసి 100 విత్తనాలను లెక్కించి వాటిపై ఇసుకను కప్పాలి. ప్రతీ రోజూ నీరు చిలకరిస్తుండాలి. విత్తన రకాన్ని బట్టి 3–4 రోజుల నుండి 7–8 రోజులలో మొలక కనిపిస్తుంది. ఆ తరువాత మొలకెత్తిన విత్తనాలను లెక్కిస్తే మొలక శాతం తెలుస్తుంది.

నిద్రావస్థ తొలగించే పద్ధతులు

వరి విత్తనాలను

24 గంటల పాటు 50 డిగ్రీల సెల్సియస్ వద్ద నీటిలో నానబెడితే నిద్రావస్థ తొలగిపోతుంది. లీటరు నీటికి 7 మిల్లీ లీటర్ల నత్రికామ్లం కలిపి ఆ ద్రావణంలో 12 గంటలు నానబెడితే నిద్రావస్థ తొలగుతుంది.

పత్తి విత్తనాలు

విత్తన కవచాన్ని రసాయనాల ద్వారా గాని, విత్తనాన్ని రుద్దడం ద్వారా గాని నిద్రావస్థ నుండి తొలగించవచ్చు. పత్తి విత్తనాలైతే గాఢ సల్ఫ్యూరిక్ ఆమ్లంతో శుద్ధి చేయడం ద్వారా నిద్రావస్థ తొలగించవచ్చు.

వేరుశెనగ విత్తనాలు

వేరుశ్రీనగ విత్తనాలలో ఎథిరిల్ –100 పీపీఎం లేక జిబ్బరిల్లిక్ యాసిడ్ 10 పీపీఎం విత్తనాలను దాదాపు 6 గంటల పాటు నానబెట్టి మొలకశాతం పెంచవచ్చు. కొన్ని రకాల విత్తనాలను పొటాషియం నైట్రేట్, థయో యూరియ వాడి విత్తనపు నిద్రావస్థను తొలగించవచ్చు.

మామిడి చెట్టు కూలి టైలర్ మృతి



మామిడి చెట్టు కింద పడి మృతి చెందిన ధర్మారావు

ముసునూరు: పొలంలో నీరు పెట్టడానికి వెళ్ళిన వ్యక్తిపై మామిడి చెట్టు కూలడంతో మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. లోపూడికి చెందిన టైలర్ కూసం ధర్మారావు(52) గురువారం సాయంత్రం నీరు పెట్టడానికి పొలం వెళ్ళాడు. అంతలోనే అకస్మాత్తుగా వర్షం ప్రారంభం కావడంతో సమీపంలోని మామిడి చెట్టు కిందకు వెళ్ళాడు. వర్షం, గాలి పెరిగడంతో మామిడి చెట్టు కూలి ధర్మారావు మీద పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం నూజివీడు ఏరియా ఆస్పత్రికి తరలించారు.

ఊరేగింపులో అపశృతి

ద్వారకాతిరుమల: మండలంలోని తిమ్మాపురంలో నిర్వహిస్తున్న గణేష్ ఊరేగింపులో గురువారం రాత్రి అపశృతి చోటు చేసుకుంది. తారాజువ్వ పడి ఇద్దరు యువతులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తిమ్మాపురంలో బాణసంచా కాల్పుల నడుమ గణేష్ ఊరేగింపు నిర్వహిస్తున్నారు. స్థానిక సాయిబాబా ఆలయం వద్దకు వెళ్లేసరికి ఒక తారాజువ్వ ఆలయంలో పూలు కడుతున్న యువతుల వద్ద పడి పేలింది. దాంతో గ్రామానికి చెందిన కొయ్యలమూడి అరుణకు చెవికి, స్వాతికి వీపు భాగంపైన తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను భీమడోలులోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

క్లుప్తంగా

ఘనంగా గణపతి హోమం



వాసవిలో వినాయక స్వామి ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరీ పంచాయతన క్షేత్రంలో నవ రాత్రులు సందర్భంగా గురువారం ఆలయ అర్చకులు సత్యనారాయణ శర్మ, తరుణ్ శర్మలు ఆధ్వర్యంలో గణపతి హోమం నిర్వ హించారు. పంచామృతాలతోను, సుగంధ ద్రవ్యాలతో ఫలరాసాలతో విశేష అభిషేకాలు జరిగాయి. లక్ష గరిక పూజ నిర్వహించారు. అనంతరం మట్టి వినాయకుని ప్రతిమను ఏలూరు కాలువలో నిమజ్జనం చేశారు. ఆర్యవై శ్యులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన



జీవామృత ద్రావణం తయారు చేస్తున్న దృశ్యం

పెంటపాడు: ప్రకృతి వ్యవసాయంపై రైతులు ఆసక్తి పెంచుకోవాలని వ్యవసాయ సలహామం డలి అధ్యక్షుడు కైగాల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆకుతీగపాడు గ్రామంలో రైతులకు గురువారం ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా భీజామృతం, జీవామృ తం తదితర ద్రావణాలు వల్ల చీడపీడలను నివారించుకొనే విధానం రైతులకు తెలిపారు. జీవామృతం, నీమాస్త్రం తయారు చేసే విధా నాన్ని రైతులకు వివరించారు. సార్వా పంటకు ప్రధానంగా చీడపీడలు నివారించే శక్తి కేవలం భీజామృతానికే ఉందన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ దాసం వెంకటేశ్వర్లు, జాల పర్తి నాగేశ్వరరావు, ప్రకృతివ్యవసాయ గ్రామా ల వాలంటీర్లు కొండ్రెడ్డి హేమానాగలింగేశ్వర రావు, నల్లూరి సత్యసాయిప్రసాద్, గుమ్మళ్ల వీర్రాజు తదితర ప్రతినిధులు గ్రామ రైతులు, ఐసీఆర్పీలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

గల్ఫ్ వెళ్లేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలి



గట్టిం మాణిక్యాలరావుకు వినతిపత్రం అందజేస్తున్న లక్ష్మి కుటుంబ సభ్యులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): గల్ఫ్ వెళ్లే వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కైండ్‌నెస్ సొసైటీ, ప్రవాస ఆంధ్రుల సేవా కేంద్రం అధ్యక్షుడు, లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ గట్టిం మాణిక్యాల రావు సూచించారు. తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం ప్రకాశరావుపాలెం గ్రామా నికి చెందిన లక్ష్మిని ఇండియాకు రప్పించాలని లక్ష్మి బంధువులు గురువారం తాడేపల్లిగూడెం లో ప్రవాస ఆంధ్రుల సేవా కేంద్రం కార్యాలయం వద్ద మాణిక్యాలరావుకు విన తిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాణి క్యాలరావు మాట్లాడుతూ అధికారులతో మాట్లాడి లక్ష్మిని ఇండియాకు తీసుకువచ్చేం దుకు కృషి చేస్తామన్నారు. ఈ వినతిపత్రం అం దజేసిన వారిలో కునపాము వీరస్వామి, కుమార్తె వీరవేణి, పేరిచర్ల మురళీ కృష్ణం రాజు తదితరులు ఉన్నారు.

నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా

తాడేపల్లిగూడెం (టీఓసీ): నవయుగ కవి చక్ర వర్తి గుర్రం జాషువా అని పలువురు వ్యక్తలు తెలిపారు. పట్టణంలో గుర్రం జాషువ 128వ జయంతిని గురువారం విశ్రాంత ఉద్యోగులు సంఘం సమావేశ మందిరంలో ఘనంగా నిర్వ హించారు. వక్తలు మాట్లాడుతూ జాషువా ఆకాంక్షించిన సమ సమాజ స్థాపన కోసం యువత కృషి చేయాలని అన్నారు. నేటి యువతరం జాషువాను స్ఫూర్తిగా తీసుకోవా లన్నారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యో గులు ప్రత్తి వీరాస్వామి, కోటి వీరారావు, ముస్తఫా, సాల్మన్‌రాజు, కొత్తపల్లి వెంకటేశ్వ రరావు తదితరులు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

నేటి యువతరానికి భగత్‌సింగ్ ఆదర్శం

తాడేపల్లిగూడెం (టీఓసీ): భగత్‌సింగ్ ఆశ యాలు నేటి యువతరానికి ఆదర్శమని పలు వురు వక్తలు తెలిపారు. పట్టణంలోని బీసీ సం క్షేమ సంఘం నాయకులు గురువారం భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ 23 ఏళ్ల వయస్సులో దేశం కోసం ఉరితాడును ముద్దాడిన మహోన్నత వ్యక్తి భగత్‌సింగ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సం ఘ నాయకులు వర్తనపల్లి కాశీ, కేశవభట్ల విజ య్, అత్తిలి బాబి, తుమరాడ చిన్న, మారిశెట్టి నరసింహమూర్తి, లక్ష్మణ్, సుధీర్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వ్యర్థాలతో అనర్థం



పెంటపాడు డంపింగ్ యార్డులో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు



కె. పెంటపాడులో చెత్తను తగలబెడుతున్న దృశ్యం

- పెరిగిపోతున్న వినియోగం
- పేరుకుపోతున్న చెత్త
- ఆందోళన వ్యక్తం చేస్తున్న పర్యావరణ వేత్తలు

పెంటపాడు: బయటకు వెళ్లితే కాళ్లు కడుక్కొని ఇం ట్లోకి వచ్చే మనం కాలుష్యాన్ని మాత్రం స్వయం గా ఇంట్లోకి కొనుక్కొని మరీ తెచ్చేసుకొంటున్నాం . చిన్నపాటి అశ్రద్ధ కారణంగా ప్రతీరోజు పదుల సంఖ్యలో క్యారీ బ్యాగులను వాడుతూ అటు పర్యావరణానికి, అంతిమంగా మానవ ఆరోగ్యా నికి ముప్పు తెచ్చుకొంటున్నాం. గుడ్డతో తయారు చేసి చేతిసంచిని వినియోగిస్తే ఒక కుటుంబం రోజుకు పదికి పైగా ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వాడకాన్ని తగ్గించవచ్చు. కానీ ఆ దిశగా ఎవరూ ఆలోచించడం లేదు. దీంతో విచ్చలవి డిగా ప్లాస్టిక్ వ్యర్థాలు కలిసి ఇవన్నీ గ్రామాల శివా ర్లకు డంపింగ్ యార్డులకు చేరుతున్నాయి. కొం డల్లా పేరుకొంటున్న వీటిని వదిలించు క్రమంలో నిప్పు పెడుతున్నారు. తీవ్రమైన వాతావరణ కాలుష్యం ఏర్పడే క్రమంలో నిప్పుపెడుతున్నారు. దీంతో ఇంకా వాతావరణం వేడెక్కి కాలుష్యం మరింత పెరిగి చివరికి మన ఆరోగ్యానికి మనమే ముప్పు తెచ్చుకొంటున్నాం. ప్లాస్టిక్ నిషేదంపై ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు తీసుకొంటున్న ప్పటికీ అమలు చేయాల్సిన యంత్రాంగం మాత్రం నిర్లక్ష్యం చూపుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్లాస్టిక్ నిషేదం పల్లెలలో పూర్తి స్థాయిలో చేరక పోవడంతో పెద్ద ఎత్తున విని యోగం పెరిగిపోతుంది. ప్రధానంగా మండలం లో ముదునూరు, చిలకంపాడు లాకులు, కె.పెంట పాడు, జంగాల పేట, పెంటపాడు కునాకరపేట, యానాలపల్లి గ్రామ శివారు అదే విధంగా పలు ప్రాంతాలలో రోడ్లకు ఇరువైపులా చెత్త కుప్పలు పేరుకుపోతున్నాయి. భాగా పెరిగాక వాటిని తగుల బెడుతున్నారు. రోజు, విడిచి రోజు అయినా గ్రామాల శానిటేషన్ సిబ్బంది పరిశుభ్ర తపై చర్యలు తీసుకోవడం లేదని అక్కడి ప్రజలు వాపోతున్నారు. కూరగాయలు, టిఫిన్లు ఇతర ఆహార పదార్థాలను ఇళ్లకు తెచ్చుకోవడానికి పాల ప్యాకెట్లు, డిస్పోజల్ ప్లేట్లు ఇలా ఉదయం నుంచి రాత్రి వరకు మనిషి ప్రతి అవసరంలోనూ ప్లాస్టిక్ వస్తువులనే వినియోగిస్తున్నారు.

రోజూ 50 టన్నుల చెత్త

నియోజకవర్గంలో పెంటపాడు, గూడెం మం డలాల్లోని గ్రామాల నుంచి నిత్యం సుమారు 50 టన్నుల వరకు చెత్త పోగవుతుందని ఒక అంచనా. ఇందులో సుమారు 3 టన్నుల వరకు ప్లాస్టిక్ వ్యర్థాలు ఉంటున్నాయి. తడి పొడి చెత్త విషయంలో అలసత్వం వహిస్తున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను తిరిగి ఉపయోగించుకోవాలన్న ఆదేశాలను భేఖాతరు చేస్తున్నారు.

చెత్తను తగలబెడితే ప్రమాదమే

పెంటపాడు: ప్లాస్టిక్ కాలిస్తే మరింత ప్రమా దమని హెచ్చరిస్తున్నప్పటికీ అన్ని రకాల చెత్తతో పాటే ప్లాస్టిక్‌ను కూడా తగులబెడుతు న్నారు. ఈ ప్రక్రియతో విపరీతమైన వాయుకా లుష్యం ఏర్పడుతోంది. శ్వాస సంబంధ వ్యాధు లతో ఇబ్బందులు పడేవారి సంఖ్య పెరగడానికి ప్రధాన కారణాల్లో ముఖ్యమైంది ప్లాస్టిక్‌ను మండించమే అని వైద్యులు కూడా చెబు తున్నారు. ఈ నేపథ్యంలో ప్లాస్టిక్ వినియో గాన్ని తగ్గించడంపై ఎవరికి వారు అవగాహన పెంచుకోవాలని పర్యావరణ వేత్తలు సూచిస్తు న్నారు. ప్లాస్టిక్ తగలబెట్టకుండా ప్రభుత్వ యం త్రాంగం చర్యలు చేపట్టాలని ఇందుకు సంబం ధిత ప్రజాప్రతినిధులు, నాయకులు చొరవ చూపాలని కోరుతున్నారు.

ప్లాస్టిక్ వినియోగం ప్రమాదకరం



ప్లాస్టిక్ వినియోగం మానవా ళితో పాటు జీవాలకు ప్రమా దమే. ప్రతీ ఒక్కరూ ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయ మార్గా లను అన్వేషించాలి. జూట్, గుడ్డలతో సమస్యలు రావని గుర్తించాలి. క్యారీ బ్యాగులు వినియోగించడం వల్ల తరచూ రోగాల బారిన పడే అవకాశం ఉంది.

– డాక్టర్ ఎస్వీ రమణ, వైద్యాధికారి, ముదునూరు

మత ప్రమేయం లేని రాజకీయాలు అవసరం



సమావేశంలో మాట్లాడుతున్న పీవీ ప్రతాప్

తాడేపల్లిగూడెం (టీఓసీ): మత ప్రమేయం లేని రాజకీయాలు దేశానికి అవసరమని సీపీఎం పార్టీ జిల్లా నాయకులు పీవీ ప్రతాప్, కర్రి నాగేశ్వ రరావులు అన్నారు. సీపీఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ సభ్యులకు హిందూత్వ రాజకీ యాలు-ప్రతిఘటనా పద్ధతులు, నయా ఉదార వాద ఆర్థిక విధానాలు ప్రభావం అనే అంశంపై గురువారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవ నంలో కర్రెడ్ల రామకృష్ణ అధ్యక్షతన మొదటి రోజు శిక్షణా తరగతులు జరిగాయి. వక్తలు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్, బీజేపీలు తామే అందరి కన్నా గొప్ప దేశ భక్తులమని ప్రచారం చేస్తూ, తమనూ విమర్శిస్తే విమర్శించిన వారు అందరూ దేశ ద్రోహులని ఎదురు దాడి చేస్తున్నారని విమర్శిం చారు. మానవులు సమాజంలో నిత్యం ఎదుర్కొనే సమస్యలకు రోజు వారీగా బతుకు బండి ముం దుకు సాగడానికి మత విశ్వాసాలతో సంబంధం లేదన్నారు. కార్మికులకు అన్ని వసతులు కల్పిం చాలని కోరారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేస్తుందని విమర్శించారు. ఆకాశాన్ని అంటుతున్న ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జవ్వాది శ్రీను, శేషుబాబు, నాగేశ్వరరావు, నాగేంద్రబాబు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బొజ్జ గణపయ్యకు ఘనంగా వీడ్కోలు



గణేష్ యూత్ ఉత్సవాల ఊరేగింపులో పాల్గొన్న పేరిచర్ల మురళీకృష్ణంరాజు



అలంపురం జాతీయ రహదారిపై టీబీఆర్ సంస్థల ఆధ్వర్యంలో ప్రత్యేక గొడుగులతో గణేషుని ఊరేగింపు

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని రామారావు పేటలోని గణేష్ యూత్ 22వ గణపతి నవరాత్రులు ఉత్సవం ఊరేగింపును గురువారం పేరిచర్ల ఫౌం డేషన్ చైర్మన్ పేరిచర్ల మురళీకృష్ణంరాజు ప్రారంభిం చారు. పట్టణంలో ఘనంగా ఊరేగింపు జరిగింది. స్థానిక ఏలూరు కాలువలో స్వామి వారిని నిమ జ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో రామారావుపేట యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణేష్ నిమజ్జనాలు, ఊరేగింపులు

పెంటపాడు: గణపతి నవరాత్రి ఉత్సవాలు పురస్క రించుకొని వాడవాడలా ఏర్పాటు చేసిన గణపతి ఉత్సవాలు పందిళ్ల వద్ద ఆధ్యాత్మిక కార్యక్రమాలు వైభవంగా జరుగుతున్నాయి. పలు గ్రామాల్లో భారీ ఊరేగింపులు నిమజ్జనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అలంపురం టీబీఆర్ సంస్థల ఆధ్వ ర్యంలో జాతీయరహదారి వినాయక విగ్రహానికి చైర్మన్ తనబుద్ధి భోగేశ్వరరావు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరిం చిన గొడుగులతో స్వామివారిని గురువారం భారీగా ఊరేగింపు నిర్వహించారు.

ఘనంగా గణపతి నిమజ్జనం

అత్తిలి: గణపతి నవరాత్రి మహోత్సవాలలో భాగం గా అత్తిలి శివారు గోగులమ్మపేట పెదరామా లయం వద్ద నెలకొల్పిన గణపతి ప్రతిమను గురు వారం ఊరేగించారు. పుష్పాలతో అలంకరించిన వాహనంపై గణపతి ప్రతిమను ఉంచి, మేళతా ళాలు, విచిత్ర వేషధారణలు, తీన్‌మార్ డప్పువా యిద్యాలు, బాణా సంచా కాల్పుల నడుమ గ్రామోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం అత్తిలి కాలువలో గణపతి ప్రతిమను నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, యువత, చిన్నా రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



అత్తిలిలో గణపతి ప్రతిమను ఊరేగిస్తున్న దృశ్యం

రాష్ట్ర స్థాయి పోటీలకు దండగర్ర విద్యార్థులు

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని దండగర్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇటీవల జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి ఆటల పోటీల్లో ప్రతిభకనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎం పికయ్యారు. యోగా అండర్–14 బాలుర విభాగం లో పసుపులేటి రాజేష్, కే.హేమంత్, అండర్–17 బాలుర విభాగంలో చెరుకు వడ్డికాసులు, అండ ర్–14 బాలికల విభాగంలో మైనంకోట లక్ష్మీలు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ సం దర్భంగా గురువారం స్కూల్ ఆవరణలో అభినం దన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర స్థాయి పోటీ ల్లోనూ విజేతలుగా నిలవాలని ప్రధానోపా ధ్యాయుడు సీహెచ్.చంద్రశేఖర్ ఆకాంక్షించారు. విద్యార్థులను హెచ్ఎం చంద్రశేఖర్, పీడీ బడుగు చంద్రశేఖర్, యోగా ఇన్‌స్ట్రక్టర్ సూర్యనారాయణలు అభినందించారు.



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన దండగర్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు

30న రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం సమావేశం

తాడేపల్లిగూడెం (టీఓసీ): రంగస్థల కళాకారుల సం క్షేమ సంఘం నెలవారీ సమావేశం ఈనెల 30వ తేదీన శనివారం గీతా మందిరం ప్రాంగణంలో నిర్వ హిస్తున్నట్లు నిర్వాహకులు సూరంపూడి వెంకట రమణ, చింతకాయల వంశీకృష్ణలు వెల్లడించారు. ఈకార్యక్రమంలో గౌరవ సత్కారం జాతీయ మానవ హక్కుల మీషన్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ, కళా సత్కారం అన్నమయ్య పదసుధ గాయకులు దాసరి కాశీ విశ్వనాథం, ఉద్యోగ సేవా పురస్కారం ఖద్గరా జు సూరపురాజు, ఆర్థిక సత్కారం అడబాల చిట్టి మహాలక్ష్మినాయుడులకు జరుగుతుందని, ప్రము ఖులు, కళాకారులు, హాజరుకావాలని కోరారు.

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

- ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ
- కృష్ణాయపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం



తాడేపల్లిగూడెం మండలం కృష్ణాయపాలెం గ్రామంలో ప్రభుత్వ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని ప్రజలకు వివరిస్తున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం రూరల్: ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తుందని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. గురువారం రాత్రి మండలంలోని కృష్ణాయపాలెం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు చేకూరిన లబ్ధిని వివరించారు. ఈ క్రమంలోనే గురువారం రాత్రి 7.40 గంటల ప్రాంతంలో ఒక్క సారిగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురవడంతో గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్రమం అర్ధాంతరంగా నిలిచిపోయింది. దీంతో తిరిగి శుక్రవారం నిర్వహించే అవకాశం కనిపిస్తోం ది. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ముత్యాల ఆంజ నేయులు, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎస్ కే.బాషా, ఎమ్పీటీసీలు మార్లపూడి సుబ్బారావు, నార్ని శంకరరావు, సొసైటీ చైర్మన్లు గుమ్మళ్ళతాతా రావు, చిక్కాల సత్యనారాయణ, వెలిశెట్టి నరేంద్రకు మార్, ఎంపీడీవో ఎం.విశ్వనాథ్, డిప్యూటీ తహసీ ల్దార్ అనూరాధ, పీఆర్‌డీఈ వీఎస్.వేణుగోపాల్, హౌసింగ్ ఏఈ వెంకట్రావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ ఆర్.శ్రీనివాస్, విద్యుత్ ఏఈ అల్లు రామకృష్ణ, పం చాయతీ కార్యదర్శిబి.అప్పారావు, ఈవో బ్రహ్మం, ఉప్పు విజయలక్ష్మి, మండల సచివాలయాల కనీ వ్వనర్ ముప్పిడి సంపత్‌కుమార్, గ్రామ నాయకులు కంతమని సత్యనారాయణ, పుట్టా ఉమామహేశ్వర రావు, గజ్జరపు రామకృష్ణ, నల్లూరి శివరామ్, మెర్ల సురేష్, తాడేపల్లి పండు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించడంలో అలసత్వం వద్దు

ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్



అత్తిలి మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్

అత్తిలి: ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు అలసత్వం వహించవద్దని ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్ తెలిపారు. గురువారం మం డల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ మక్కా సూర్యనారాయణ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమా నికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్ మాట్లాడుతూ మండలస్థాయిలో అధి కారుల సమక్షంలో జరిగే సమావేశాలకు తప్పనిస రిగా ప్రజా ప్రతినిధులు హాజరుకావాలన్నారు. సర్వసభ్య సమావేశంలో సభ్యులు తెలిపిన సమస్య లను నమోదు చేసి, వాటిని పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. 18 ఏళ్లలోపు పిల్లలు విద్యలో రాణించే విధంగా ప్రభుత్వం హాస్టల్స్ సదుపాయం, ఓపెన్‌స్కూల్ విధానం వం టి కార్యక్రమాలను ప్రభుత్వం రూపొందించిందని, వీటిని ప్రజా ప్రతినిధులు అవగాహన చేసుకుని, గ్రామాల్లో బడిఈడు పిల్లలు చదువుకునే విధంగా సమాయత్తం చేయాలన్నారు. ప్రజా ప్రతినిధులు పార్టీలకతీతంగా ప్రజలకు వీలైనన్ని మంచి పనులు చేయడం ద్వారా కలిగే సంతృప్తి మరెక్కడా లభించ దన్నారు. సర్వసభ్య సమావేశంలో సభ్యులు తెలి పిన సమస్యలను వచ్చే సమావేశంలోపుగా వాటిని పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని అధికారు లను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులను సమ న్వయం చేసుకోవాలని ఎంపీపీ మక్కా సూర్యనారా యణ అన్నారు. సర్వసభ్య సమావేశం దృష్టికి తీసు కువచ్చిన సమస్యలను మండల, జిల్లాస్థాయిలో పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకోవాల న్నారు. మండల పరిషత్ నిధులు మంజూరు విష యంలో సర్పంచ్‌కు, ఎంపీటీసీ సభ్యునికి సమా చారం ఇవ్వకపోవడం పట్ల ఉరదాళ్లపాలెం సర్పంచ్ శింగంశెట్టి శ్రీనివాస్ సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పంటకాలువ గుర్రపుడెక్క, తూడు, వ్యర్థ పదార్థాలతో నిండిపోవడంతో శివారు ప్రాంతాలకు సాగునీరు సక్రమంగా సరఫరా కావడంలేదని కం చుమర్రు ఎంపీటీసీ శ్రీనివాస్, సర్పంచ్ కృష్ణంరాజు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. కాలువలో పేరుకుపోయిన చెత్తను తొలగించే నాథుడు లేరని ఆవేదన వ్యక్తం చేశారు. గుమ్మంపాడు గ్రామంలో రేషన్ సక్రమంగా ఇవ్వడంలేదని ఎంపీటీసీ సభ్యుడు అద్దంకి శ్రీను అధికారుల దృష్టికి తీసుకువ చ్చారు. ఈడూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో నాడు-నేడు పనులు అసంపూర్తిగా ఉన్నాయని, వాటిని పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని వైస్ ఎంపీపీ సుంకర నాగేశ్వరరావు కోరారు. అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణీ ప్రసాద్, జెడ్పీటీసీ సభ్యు రాలు అద్దాల జానకి, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ మహ్మద్ అబీబుద్దీన్, వైస్ ఎంపీపీ దారం శిరీషా, ఎంపీడీవో ఎండీ అమీలుజామ, తహసీల్దార్ ఏవీ రామాంజనేయులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యు లు, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

నేడు వేలం

భీమవరం (ప్రకాశంచౌక్): పట్టణంలోని శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానం లో అమ్మవారికి సమర్పించిన చీరలు, జాకెట్టు ముక్కలు, కొబ్బరి చిప్పల సేక రణ హక్కులకు శుక్రవారం సాయంత్రం 4 గంటలకు బహిరంగ వేలం నిర్వ హించనున్నట్లు సహాయ కమిషనర్, ఈఓ యర్రంశెట్టి భద్రాజి తెలిపారు. రెం డేళ్ల కాల పరిమితితో సేకరణ హక్కులు ఉంటాయన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలో టూ టౌన్‌లో 11 కేవీ టౌన్ ఫీడర్‌కు సంబంధిం చి విద్యుత్‌లైన్‌లు మరమ్మతులు, విద్యుత్ వైర్లు మార్పులు నిమిత్తం ఈనెల 29వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీఈపీడీసీఎల్ తాడేపల్లిగూడెం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.వెంక టేశ్వరరావు తెలిపారు. ఫీడర్ పరిధిలో సవిత్రుపేట, నవ్వారుపేట, మార్కెట్‌లోని భీమవరం బైపాస్ రోడ్డు, శ్రీ వాసవి కన్యక పరమేశ్వరీ టెంపుల్ ఏరియాల్లో విద్యుత్ ఉండదని వెల్లడించారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు భరోసా

తాడేపల్లిగూడెం (టీఓసీ): జగనన్న ఆరోగ్య సురక్షను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కర్రి భాస్కర్‌రావు అన్నారు. పట్టణంలోని పాతూరులో 10,12 వార్డులకు సంబంధిం చి గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి అవగాహన కార్యక్రమం జరి గింది. వార్డు ఇంచార్జిలు అద్దాల నరసిం హారావు, చామన సూర్యచంద్రరావులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కర్రి భాస్కర్‌రావు మాట్లాడుతూ జగనన్న సురక్ష యాప్ ద్వారా ప్రతి 15 రోజులకు ఒక్కసారి ఆరోగ్య స్థితి గతులు తెలుసు కొంటామన్నారు. ఆరోగ్య శ్రీ ద్వారా పూర్తి వైద్యాన్ని ఉచితంగా అందించడం జరుగు తుందని వెల్లడించారు. వైద్యానికి ఎంత ఖర్చు అయినా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడి కల్ క్యాంప్ ఇంచార్జి తానికొండ బాబ్జి, సూపర్‌వైజర్ కె.రామకృష్ణలతో పాటు వార్డు వలంటీర్లు, గృహ సారథులు, ఆశ వర్కర్స్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు. అలాగే వార్డులో జయమ్మ అనే మహిళకు అనారోగ్యంతో మంచానికి పరిమితమైం ది. ఆమె పరిస్థితి విషమంగా ఉండటంతో కర్రి భాస్కరరావు వెంటనే ఉపముఖ్య మంత్రి కొట్టు సత్యనారాయణకు దృష్టికి తీసుకువెళ్లగా ఏరియా ఆసుపత్రి సూపరిం టెండెంట్‌తో మాట్లాడి మెరుగైన వైద్య సహకారం కోసం ఆ మహిళను 108 ద్వారా ఆసుపత్రికి తరలించారు. ఈ కార్య క్రమంలో వార్డు ఏఎన్ఎం మేరీ, పార్టీ నాయకులు కలవలపల్లి శివ, పెనుగొండ ఆంజనేయులు, వాడపల్లి రాంబాబు, దుర్గా, వెంకటలక్ష్మి, రమణ, జి.మంగతా యారు, వలంటీర్లు పాల్గొన్నారు.



12 వార్డులోని మహిళకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

మండలంలో చురుగ్గా జగనన్న ఆరోగ్య సురక్ష

తణుకు టౌన్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా గురువారం తణుకు మండలంలోని అన్ని గ్రామ సచివాలయాలలో ఏఎన్ఎంలు, వలం టీర్లు, ఆశ వర్కర్లు ఇంటింటికి వెళ్లి వారి ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకుని ఆరోగ్య సమస్యలను నమోదు చేస్తున్నారు. మండలంలోని వేల్పూరు, మండపాక, తేతలి, కొమరవరం, దువ్వ, ముద్దాపురం, కోనాల గ్రామాల్లోని ఏఎ న్ఎంలు, ఆశ వర్కర్లు, వలంటీర్లు ఇంటిం టికి తిరిగి బీపీ, సుగర్, నేత్ర పరీక్షలు నమోదు చేస్తున్నారు.

సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

తాడేపల్లిగూడెం రూరల్: కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ నాయకు డు మామిడి దానవరప్రసాద్ పిలుపుని చ్చారు. మహాత్మాజ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధక సమాజం 151 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం మండలంలోని జగన్నా థపురం గ్రామంలో ఆచరణ కార్యక్రమం ప్రచారం నిర్వహించారు.

దాడి ఘటనపై కేసు నమోదు

సాక్షి, భీమవరం: భీమవరం టుటౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో చినఅమిరం గ్రామంలో సరిహద్దు తగ దాలో ఓ వ్యక్తి దాడి చేసి గాయపర్చాడని యర్రా కర్ణుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నట్లు సీఐ జి.శ్రీనివాస్ గురువారం చెప్పారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కర్ణుడు నివాసం సరిహద్దులో ఉంటున్న యర్రా శ్రీనివాస్ ఇద్దరి మధ్య ఈనెల 27న వివాదం ఏర్పడడంతో శ్రీనివాస్ కర్రతో కర్ణుడ్ని గాయపర్చాడు. ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న కర్ణుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ సూర్యనారాయణ కేసు నమోదు చేసినట్లు శ్రీనివాస్ చెప్పారు.